## అధికార లాంఛనాలతో
# గోపీనాథ్‌కు అంతిమ సంస్కారాలు



**టి మీడియా, జూన్ 8, హైదరాబాద్ : :**
ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అంతిమ సంస్కారాలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. .. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసింది. అదేవిధంగా దవాఖానలో ఆయన చికిత్సకు అయిన ఖర్చును చెల్లించనున్నట్లు వెల్లడించింది.ఏఐజీ హాస్పిటల్ నుంచి మాగంటి గోపీనాథ్ పార్దివ దేహాన్ని మాదాపూర్ కావూరి హిల్స్‌లోని మాగంటి నివాసానికి తరలించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావు , ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునితా లక్ష్మారెడ్డి, మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, వివేకానంద్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, పార్టీ నేతలు వినోద్ కుమార్, మాలోత్ కవిత, మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, సత్యవతి రాథోడ్ ఆయన భౌతికకాయానికి నివాళులు అర్పించారు. గోపీనాథ్‌ను చివరిసారిగా చూసేందుకు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఆయన భౌతికకాయానికి నివాళులుర్పించారు.

### ఎమ్మెల్సీ కవిత సంతాపం

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఆయన అకాల మరణం హైదరాబాద్ నగర ప్రజలతో పాటు బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని, మాగంటి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.. శోఖార్తులైన ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కవిత అన్నారు.

### 40 ఏళ్ల అనుబంధం

కూకట్‌ల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి బాధాకరమని.. ఆయనతో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నుంచి తామిద్దరం కలిసి పని చేశామని.. గత నెల 22వ మాగంటి చివరిగా తనతో మాట్లాడారని తెలిపారు. ఆరోగ్య సమస్యల గురించి చెబుతూ చాలా ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మంచి రాజకీయ నాయకుడిని కోల్పోయామని, గోపీనాథ్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.రావుల సంతాపం: ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణం అత్యంత బాధాకరమని, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని రాజ్యసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. మాగంటి మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని, రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన ఆయన జీవితం ఆదర్శమని అన్నారు. గోపినాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని రావుల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ.. గోపీనాథ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

# ఆస్తి కోసం కన్న కొడుకు కర్కశత్వం

- తల్లిదండ్రులను ఇంటి నుంచి గెంటేసిన వైనం

**టి మీడియా, జూన్ 8,కామారెడ్డి :**



తల్లిదండ్రులను దైవంగా భావించే సంస్కృతి మనది. అలాంటిది వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులను చూసుకోవాల్సిన కొడుకే, వారి పట్ల కర్కశంగా ప్రవర్తించాడు. ఆస్తి కోసం ఏకంగా వారిని ఇంటి నుంచి బయటకు గెంటివేశాడు. ఈ అమానవీయ ఘటన కామారెడ్డి జిల్లా కాచాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.

**మిగతా 11 గుంటలను తన పేరు మీదనే**

భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం, కాచాపుర్ గ్రామానికి చెందిన మర్రి భాగవ్వ, రామయ్య దంపతులకు నలుగురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వీరికి 5 ఎకరాల 4 గుంటల వ్యవసాయ భూమి ఉండేది. పది సంవత్సరాల క్రితం నలుగురు కొడుకులకు ఒక్కొక్కరికి ఒక ఎకరం చొప్పున భూమిని పంచి ఇచ్చారు. మిగతా భూమి ఎకరం 4 గుంటలు ఉండగా, తన బాగోగులు చూసుకుంటున్న ముగ్గురు కొడుకులకు ఒక్కొక్కరికి 11 గుంటల చొప్పున రామయ్య పంచి ఇచ్చారు. మిగతా 11 గుంటలను తన పేరు మీదనే ఉంచుకున్నారు.

**భూమి ఇవ్వాలని తల్లిదండ్రులతో తగాదా**

మూడో కొడుకు చంద్రం 30 ఏళ్ల క్రితం ఓ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వారు నిజామాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. అయితే చంద్రం తమ బాగోగులు పట్టించుకోవడం లేదని వృద్ధ దంపతులు పేర్కొన్నారు. తాము చనిపోయే వరకు మిగిలిన 11 గుంటలను తమ పేరుపైనే ఉంచుకుంటామని చెప్పారు. దీంతో చంద్రం 15 రోజుల క్రితం తన భార్య సునీతతో కలిసి కాచాపుర్‌కు వచ్చి తనకు రావాల్సిన 11 గుంటల భూమి ఇవ్వాలని తల్లిదండ్రులతో గొడవపడ్డాడు. తల్లిదండ్రులకు చెందిన సామాన్లను ఇంట్లో నుంచి బయటపడేశాడు. అడ్డువచ్చిన కులస్థులను దూషించి ఇంటికి తాళం వేశాడు. దీంతో బాధిత వృద్ధ దంపతులు కామారెడ్డి సబ్‌డివిజన్ ఏఎస్పీ చైతన్యరెడ్డిని సంప్రదించారు. ఆమె ఆదేశాల మేరకు భిక్కనూరు ఎస్సై శుక్రవారం కేసు నమోదు చేశారు. అనంతరం చంద్రంకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు. తాళం తీయించి వృద్ధ దంపతులను ఇంటిలోకి పంపించారు.

# ఈతకు వెళ్లి మృతి చెందిన చిన్నారులు

**టి మీడియా, జూన్ 8,డుంబ్రిగూడ :**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. సరదాగా చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. డుంబ్రిగూడ మండలం గుంటసీమ పంచాయతీ కేంద్రంలోని జంగమయ్య ఆలయానికి ఎదురుగా ఉన్న ముగ్గురు ఈతకు వెళ్లారు. ఈ క్రమంలో అందులో గల్లంతయ్యారు. ఇది గమనించిన స్థానికులు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికితీశారు.దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతులు గుంటసీమ పంచాయతీ గంగవలస గ్రామానికి చెందిన కొర్ర సుశాంత్, కోతంగి పంచాయతీ బిల్లాపుట్ గ్రామానికి చెందిన గుంట భానుతేజ, సాయికిరణ్‌గా గుర్తించారు. భానుతేజ, సాయికిరణ్ వారం క్రితమే మేనమామ ఇంటికి వచ్చారని పేర్కొన్నారు. ఈలోపు స్నేహితుడితో కలిసి సరదాగా చెరువులో ఈతకు దిగి మృతి చెందారని తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు తమ పిల్లలు విగత జీవులుగా పడి ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు భోరున విలపించారు. ఇది చూసి అక్కడివారు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# మాల సామాజిక వర్గం తరఫున కృతజ్ఞతలు

**టీ మీడియా, జూన్ 8, ఖమ్మం:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రెండో విడత మంత్రివర్గ విస్తరణ సందర్భంగా, పార్టీ సీనియర్ నాయకుడు దివంగత డాక్టర్ వెంకట్ స్వామి కుమారుడు గడ్డం వివేక్ వెంకటస్వామి కి మంత్రిగా అవకాశం కల్పించడం మాల సామాజిక వర్గానికి గౌరవకరమైన విషయం.ఈ నియామకాన్ని మాల సామాజిక వర్గానికి ఇచ్చిన ప్రాధాన్యతగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా, మాల సంఘం తరఫున భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ కి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గడ్డం వివేక్ ఈ పదవిని సమర్థంగా నిర్వహించి, మాల వర్గ అభివృద్ధికి తన వంతు పాత్రను నిర్వర్తిస్తారనే పూర్తి నమ్మకముందనికామా అశోక్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు ఖమ్మం జిల్లామాల వర్గం తరఫున గౌరవంతో అభినందనలు తెలియజేస్తున్నారు.

# సురక్షితమైన ఇందిరమ్మ ఇళ్ళు

- ఎమ్మెల్యే జారె

**టి మీడియా, జూన్ 8,దమ్మపేట:**



తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం రోజు దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామాన్ని స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరిగే పనులను గమనించిన ఆయన నాణ్యతగా వేగంగా పనులు కొనసాగించాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ప్రతి ఇంటి నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ప్రజాప్రభుత్వ లక్ష్యం ప్రతి అర్హుడికి సురక్షితమైన నివాసం కల్పించడమని, ఆ లక్ష్యం నెరవేరే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు



# గోపీనాథ్ పార్థివ దేహానికి నామ నివాళి

**టి మీడియా, జూన్ 8, హైదరాబాద్ బ్యూరో :**
జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరుకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యేకు నిరసన సెగ

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ని మూసీవేయాలి

**టీ మీడియా , జూన్ 8,%-%మహబూబాబాద్ :**




మహబూబాబాద్ పట్టణ శివారులో శనగపురం దగ్గర కొత్తగా నిర్మాణం చేసిన ఢిల్లీ ప్రైవేట్ స్కూల్ ప్రారంభోత్సవానికి వెళ్ళిన ఎమ్మెల్యే మురళి నాయక్ కి ఆ ప్రాంత ప్రజల నుండి నిరసన వెల్లువెత్తింది గతంలో ఈ గిరిజన స్థలాలను డాక్టర్ ప్రమోద్ రెడ్డి కబ్జా చేశాడని అదే స్థలంలో స్కూలును నిర్మాణం చేశారని దానిని మీరు ప్రారంభించడం తగదని ప్రారంభించవద్దని నిరసన తెలియజేశారు. ఆ భూమి విషయంపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఎమ్మెల్యే ఈరోజు వచ్చి ప్రారంభించడం మంచి విషయం కాదని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ భూక్య శీను నాయక్ ఆరోపించారు గిరిజనుల భూమిని కబ్జా చేసి ప్రైవేటు స్కూలు నిర్మించిన డాక్టర్ ప్రమోద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఆ భూమి తనకు వారసత్వంగా ఉన్న భూమి అని ఈ విషయంపై పూర్తి విచారణ జరపాలని భుక్యా శీను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల భూమిని కబ్జా చేసి స్కూలు నిర్మిస్తున్నారు అని గతంలో పలు అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకోలేదని ఇకనైనా ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించి పూర్తి విచారణ జరిపించి అక్కడ ఉంటున్నటువంటి గిరిజనులను న్యాయం చేయవలసిందిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ, భూక్యశీను నాయక్, భూక్య లాల్ సింగ్, రవీందర్,మల్సూర్, బిక్షం నాయక్, కిరణ్,సంతోష్,వీరేందర్,రూప్లీ బాయ్,శాంతి,కల్పన, తర, మహేశ్వరి, పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కేంద్రంలో జూన్ 1వ తేదీన నిర్వహించిన సబ్ జూనియర్ హాకీ సెలక్షన్ల లలో పెద్దమందడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పి.శివశంకర్ పాల్గొని ప్రతిభ కనబరిచి జూన్ 9,10,11 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానో పాధ్యాయులు శాంతన్న , ఫిజికల్ డైరెక్టర్ మన్యం యాదవ్ తెలిపారు. ఎంపికయిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు గ్రామ పెద్దలు అభినందించారు.



# పట్టణ బిజెపి కమిటీ ఎంపిక

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ కమిటీని పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ ఇన్చార్జి బి.శ్రీశైలం జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో ప్రకటించడం జరిగింది.పట్టణ కమిటీఉపాధ్యక్షులు ఉందేకోటి అంజి జి.ఉపేందర్ యాదవ్ కాటమోని రాణి గౌడ్,అశ్విని గోవింద్ పట్టణ ప్రధాన కార్యదర్శులుగా దంతోజు నవీన్ చారి నల్లవోతుల అరవింద్,కార్యదర్శులుగా కడమంచి శివ అశ్విని పవన్ మందడి మనిషా కే.రేణుక పట్టణ కోశాధికారిగా కూన శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ గా వంశీ యాదవ్, పట్టణ కార్యవర్గ సభ్యులుగా వసంత్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్, ఉందే కోటి వెంకటేష్, శ్రీకాంత్ లతో కలిపి 46 మందితో వనపర్తి పట్టణ కార్యవర్గాన్ని పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన వనపర్తి పట్టణ కమిటీ పదాధికారులు కార్యవర్గం మున్సిపాలిటీలో పార్టీ విస్తరణకు అహర్నిశలు క్షమించి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి నారాయణ, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వనపర్తి పట్టణ ఇన్చార్జి బి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి,సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, సీతారాములు,మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కలిసిన ఎమ్మెల్యే తెల్లం

**టి మీడియా, జూన్ 8,భద్రాచలం:**




ఆదివారం భద్రాచలం హరిత టూరిజం నందు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మట్లాడుతు,తను శ్రీ సీత రామచంద్ర స్వామి వారి దర్శనార్థం భద్రాచలం వచ్చినట్లు తెలిపారు. అనంతరం భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# సిబ్బంది సమయపాలన పై సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ

**టీ మీడియా ,జూన్ 8 ,మెదక్ జిల్లా ప్రతినిధి:**
నాణ్యమైన వైద్య సేవలకు నిలయాలు మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులు తార్కానాలుగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో విస్తృతంగా పర్యటించి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి డాక్టర్లు, అధికారులతో కలియతిరిగి అందుతున్న వైద్య సేవల గురించి రోగులను నేరుగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారానే సాధ్యపడుతుందని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టికలు, మందుల నిల్వల రిజిస్టర్, ఓపి రిజిస్టర్ , సీజనల్ వ్యాధులపై రక్త నమూనాల సేకరణ సంబంధిత రిజిస్టర్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్య సేవలపై ఆసుపత్రి సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అవసరమగు మందులు నిల్వలు అందుబాటులోఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ మంజూరు

- చెయించిన దుద్దిల శ్రీధర్ బాబు

**టీ మీడియా, జూన్ 8 ,మంథని :**



మంథని నియోజకవర్గం మంథని మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన నడిపెల్లి విమల దేవి గారికి అనారోగ్య వైద్య చికిత్సకి సంబంధించిన 75,000 నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం ఆర్ ఎఫ్ ద్వారా మంజూరు చేయించి ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.75 వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# డాక్టర్ పై కేసు నమోదు చేయాలి

- హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**




వెటర్నరీ డాక్టర్ ఆంజనేయులు (గోపాల్ పేట విఏఎస్ ) పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని హిందూ వాహిని ఆధ్వర్యంలో అదివారం డిఎస్పికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని విభాగ్ కన్వీనర్ అభిలాష్ హౌదేకార్ మాట్లాడుతూ గోపాల్ పేట మండల పరిధిలోని ఎదుట్ల గ్రామంలో డాక్టర్ నిర్లక్ష్య ధోరణికి ఆవులను కోయడం జరిగిందని,ఇందులో భాగంగా వెటర్నరీ డాక్టర్ యం. ఆంజనేయులు ( విఏఎస్ గోపాల్పేట మండల డాక్టర్) నిర్లక్ష్యం వల్లనే ఏదుట్ల గ్రామంలో ఆంక్షలను ఉల్లంఘించి దాదాపు 12 ఆరోగ్య కరమైన వ్యవసాయానికి పనికి వచ్చే ఆవులు, ఎద్దులు, దూడలు అతి కిరాతంగా దారుణంగా చంపి మాంసాన్ని ఫ్రిజ్ లో పెట్టడం జరిగింది. స్లాటర్ హౌస్ కి అనుమతి ఉందా ? లేదా ? మండల పరిధిలో ఎవరు ఎక్కడ కోస్తున్నారు,ఎవరు కోస్తున్నారు అని తెలుసు కోకుండా వారికి సర్ది చెప్పేది పోయి తన బాధ్యత ను రహితంగా ప్రవర్తించినందుకు నిజంగా పోటీ పరీక్షల్లో ద్వారా ఉద్యోగం సంపాదించాడా లేక రహస్య మార్గంలో ఉద్యోగం సంపాదించాడ విచారణ జరపాలి. గత మూడేళ్ల కిందట వనపర్తి రూరల్ పరిధిలో ఆవు మాంసం దొరికితే ఆవు తల, చర్మానికి ఉన్న పాలు ఇచ్చే పొదుగు భాగం ,మంచి ఆరోగ్యకరంగా ఉండే దాన్ని చూసి కూడా గుర్తుపట్టే స్థాయిలో లేని పరిస్థితి లో ఉన్న అతను ల్యాబ్ పంపాలి నాకు గుర్తుపట్టడానికి రావట్లేదు అని అప్పటి ఆ కేసు ను తప్పుదోవ పట్టించాడు .కోసిన వ్యక్తిని కేసు నుండి తప్పించాడు.నిర్లక్ష్య ధోరణికి పట్ల కేసు నమోదు చేయాలని హిందూ వాహిని జిల్లా శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాం అని మాట్లాడం జరిగింది.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్,పట్టణ కన్వీనర్ నంద, వినయ్, సంతోష్ ,కార్తీక్ ,నికిల్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ అభ్యాసకుల ఉత్తమ ప్రతిభ

**టి మీడియా, జూన్ 8,పాల్వంచ:**



తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ తాజా పరీక్షా ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ స్టడీ సెంటర్ తన శిక్షణా నాణ్యత ను మరోసారి నిరూపించుకుంది. పరీక్షకు హాజరైన విద్యార్థులలో ఎక్కువమంది అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఏ ఐ కోఆర్డినేటర్ జి భాస్కర్ రావు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. చదువుకు వయసుకు సంబంధం లేదని, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యా విధానం అత్యుత్తమ వేదిక అని పేర్కొన్నారు. తమ సెంటర్ నుండి పరీక్ష వ్రాసి సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ మార్కులు సాధించిన వారి వివరాలను తెలియజేస్తూ ఇంటర్ ఇంగ్లీష్ లో ఎర్రబోయిన నేహా శ్రీ 87, తెలుగులో కొమరం నాగమణి 88, పొలిటికల్ సైన్స్ లో కొర్ర హరిబాబు, కాల్వ అక్షయ్ 94 , అర్థశాస్త్రంలో పెర్సాని సాయి హర్షిణి, ఊడుగుల మహేంద్ర 85, కామర్స్ లో షేక్ హైమత్ 83, హిస్టరీ లో చల్లగొండ్ల నాగమణి 71 మార్కులు సాధించినట్లు, పదవ తరగతి ఇంగ్లీషులో షేక్ అమ్రిన్ నేహ 72, తెలుగులో పంపన కళ్యాణి 72, గృహ విజ్ఞాన శాస్త్రం లో బానోతు రమాదేవి 83, ఇండియన్ కల్చర్ అండ్ హెరిటేజ్ లో పల్లపు అశోక్ 80, సాంఘిక శాస్త్రంలో భానోత్ రమాదేవి 71 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన అభ్యాసకులను, అధ్యాపకులను అభినందించారు.

# సంతలో సమస్యల చింత



- మౌళిక వసతులు కరువు
- రోడ్డు పైనే క్రయవిక్రయాలు
- ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రతి ఆదివారం వారంతపు సంత నిర్వహించడం జరుగుతుంది. మార్కెట్ నుండి మున్సిపాలిటీకి ఆదాయం అందిస్తున్న అభివృద్ధికి మాత్రం సంత నోచుకోవడం లేదు. సంతలో ప్రజలకు అవసరమైన వస్తువులను అందించేందుకు ఒక ముఖ్యమైన వేదిక వారాంతపు సంత నిలుస్తుంది. కానీ కొన్ని సార్లు, సంతల్లో రద్దీ, మౌలిక వసతుల కొరత, మోసాలు, ట్రాఫిక్ సమస్యలు వంటి సమస్యలు ఉంటాయి, ఇవి సంతకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలిగిస్తాయి. కానీ వారాంతపు సంతను రోడ్డు పైన నిర్వహించడం వలన వ్యాపారులకు ఇటు ప్రజలకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయి . కానీ కొన్ని సార్లు సంతల్లో రద్దీ ఎక్కువై దొంగల వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. సంతల్లో కనీస మౌలిక వసతులు లేక అమ్మకం దారులు, కొనుగోలు దారులకు ఇబ్బంది కలిగిస్తుంది.సంత వాహనదారులకు, స్థానికులకు ఇబ్బందిగా మారుతోంది. సంతకు వనపర్తి మండలం నుంచే కాక గోపాల్పేట, పెబ్బేర్ , కొత్తకోట, మదనపురం వివిధ మండలాలకు చెందిన వ్యాపారులు వస్తుంటారు. ఈ సంతలో కూరగాయలు, బట్టలు, పండ్లు, నిత్యావసర సరుకులు, చేపలు, గాజులు, చెప్పులు, గృహోపకరణ వస్తువులు, తినుబండారాలను తీసుకొచ్చి వ్యాపారస్తులు విక్రయిస్తుంటారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే సంత రాత్రి 9 వరకు కొనసాగుతుంది. సంతకు వచ్చే వారు, అటుగా వెళ్లే కార్లు, బైక్లతో రోడ్డంతా కిక్కిరిసిపోతోంది. దీంతో సంత జరిగే రోజు జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

**రోడ్డుపైనే విక్రయం**
ప్రతిరోజు కమాన్ చౌరస్తాలో మామిడికాయలు రోడ్డు పైనే కుప్పలుగా పోసి విక్రయిస్తున్నారు. దీంతో వాహనదారులకు ఆదివారం రాకపోకలు ఇబ్బంది ఏర్పడి కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఇబ్బందులు పడుతూ ముందుకు సాగారు. ప్రతిరోజు ఇలా ట్రాఫిక్ జామ్ అవుతున్న ట్రాఫిక్ అధికారులు కానీ,మున్సిపల్ అధికారులు కానీ పరిశీలించకపోవడం గమనార్హం.

**పార్కింగ్ స్థలం లేకపోవడంతో**
జిల్లా కేంద్రంలో జరిగే సంత రోజు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వినియోగదారులకు తమ వాహనాలు నిలిపేందుకు సరైన పార్కింగ్ స్థలం లేదు. షాపింగ్కు వచ్చిన వారు తమ వాహనాలను రోడ్లపైనే పార్కు చేయడంతో తరచూ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అటుగా వెళ్లే బస్సులు ప్రధాన రహదారిపైనే నిలిపేస్తున్నారు. గంటల తరబడి వాహనాలు ఎటూ వెళ్లే మార్గంలేక నానా ఇబ్బందులు తప్పడంలేదు. సంత రోజు ప్యాసింజర్ ఆటోలను గ్రామంలోకి రానివ్వకుండా చూడడంతో పాటు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలుపకుండా చూస్తే ట్రాఫిక్ సమస్య పరిష్కార మవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.
వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం లేకరోడ్డుకు ఇరువైపులా నిలుపుతున్న వాహనాలతో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది.మున్సిపల్ అధికారులు, పోలీస్ అధికారులు రోడ్డుపైన క్రయ విక్రయాలు జరగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు నూతన మార్కెట్ ఏర్పడే వరకు వ్యాపారులకు ప్రత్యమయం చూపాలని వ్యాపారులు కోరుతున్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్


**టీ మీడియా,జూన్ 8,పెద్దపల్లి :**
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఈసాల తక్కల్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, సతీమణి మనాలి ఠాకూర్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా తథాగత భగవాన్ బుద్ధ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలు వేసి బౌద్ధ ఉపవాసకులతో కలిసి బుద్ధ వందనం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి,పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారుఅనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అంబేద్కర్ విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు గాలి పెల్లి దుర్గయ్య పంచశీల జెండాను ఆవిష్కరించి గ్రామంలోని ప్రధాన రహదారిలో జై భీమ్ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.కళాబృందం నిర్వహించిన ఆటపాటలు ప్రజలను అలరించాయి.సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు,సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల నగేష్ లు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గాలిపెల్లి శ్రీశైలం,ఆలయ ఫౌండేషన్ సీఈవో రాజేందర్,విగ్రహ దాత ఆసంపల్లి శ్రీనివాస్, శిలాఫలక దాత ఆరుముళ్ళ శ్రీనివాస్,మాదిగ మిత్ర మండలి ఉపాధ్యక్షులు కోటగిరి పాపయ్య,ఆల్ మామిడిపల్లి బాపయ్య, కొంకటి లక్ష్మణ్, వర్ణ వెంకటరెడ్డి,తెలంగాణ ముడిమడుగుల మల్లన్న, బొంకూరి మధు, జే.బీ రాజు, బిఎస్పి జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య, గొల్ల రాజ్ కుమార్,దుర్గం కుమార్లిపల్లి దుర్గయ్య, సభ్యులు రెడ్డపాక రాములు,గాలిపల్లి వెంకటస్వామి,కాంపల్లి రాజలింగు,ఎస్.తిరుపతి మాజీ వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి,మాజీ సర్పంచ్ ముక్కెర రాజకుమారి -శ్రీనివాస్,బోధిసత్వ సమాజ్ అధ్యక్షులు దాదామా కొండగుర్ల మల్లేష్, కామెర మల్లేష్, కామెర పద్మ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.





## చీర, పంచ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి

**టీ మీడియా,జూన్ 8, వనపర్తి బ్యూరో :**
కొత్తకోట కర్నూల్ రోడ్ ఏటీఆర్ కన్వెన్షన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి. అనంతరం చిన్నారెడ్డిని శాలువాతో సన్మానం చేసిన కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.పెబ్బేరు పట్టణ కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు,ఏం రాజేంద్రప్రసాద్ యాదవ్వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వారి పిల్లల పుట్టు పంచే పుట్టు చీర కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.అనంతరం శ్రీరంగాపూర్ మండలం కేంద్రంలో మాజీ వార్డ్ మెంబర్ బి. ఆంజనేయులు అన్న కురుమన్న తన కూతురి లావణ్య,గిరిజ పుట్టు చీర కార్యక్రమానికి పాల్గొని చిన్నారి లావణ్య,గిరిజ ను ఆశీర్వదించడం జరిగింది. దేవన్న యాదవ్ ఎస్ పురుషోత్తం యాదవ్, సోప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారం

**టి మీడియా, జూన్ 8, పినపాక ప్రతినిధి:**
మణుగూరు కమ్మ మహాజన సేవా సంఘం ఆద్వర్యంలో మణుగూరు మండలంలోని కమ్మ సామాజిక వర్గంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆదివారం చిరుసత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి ఐ నాగబాబు హాజరయ్యారు. 2024 - 25 విద్యాసంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్ విధ్యార్థులలో ఉత్తమ ఫలితాలు సాధించిన అంచుమల్ల సిరి , తమ్మినేని సాత్విక, దొడ్డపనేని వర్శిని, మందలపు దీక్షిత, గోగినేని సాయి సన్ హిత్, ధమ్మాల పాటి జ్వలితాచౌదరి లను స్థానిక సి ఐ పాటి నాగబాబు మరియు పురప్రముఖులు విద్యార్థులను సత్కరించారు. మణుగూరుకు చెందిన ఉడతానేని రామారావు మాట్లాడుతూ, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఆరు సంవత్సరాలు పాటు ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు. మరికొందరు పేదవిద్యార్థులకు అర్థికంగా ఆదుకోవాలని ఆచించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ కమ్మ సామాజిక వర్గంలో పేద విద్యార్థులకు చేయుతగా నిలుస్తామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ప్రత్యేక గుర్తింపు వొచ్చేలా ఆలోచన చేసి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమములో మణుగూరు కమ్మ మహాజన సేవ సంఘం కమిటీ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**టీ మీడియా ,జోన్ 8 ,తిరుమలాయపాలెం :**
పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదివారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. తాళ్ళచెరువు, మేకలతండా, సుబ్లేడు, హైదర్ సాయిపేట, సుద్దవాగుతండా గ్రామాల్లో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి చల్లగా ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న,ప్రధాన కార్యదర్శి దేవరం దేవేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు బానోత్ రవి, మాజీ సర్పంచ్ లు బోడా మంచా నాయక్, హైమావతి, నాయకులు స్టాలిన్ర డ్డి,కీసరసంకీర్త్రెడ్డి, వీరన్న, రాంబాబు, భావ్ సింగ్, పాషా, బొల్లికొండ రమేష్, లక్ష్మయ్య, మల్లయ్య, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



## చౌక ధరల దుకాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**టీ మీడియా,జూన్ 8. మెదక్ జిల్లా ప్రతినిధి:**
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అక్కన్నపేట చౌక ధరల రైస్ దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. బియ్యం నాణ్యతను ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్వేర్ పని విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పదవి రావడంతో ఉత్సవాలు

**టీ మీడియా ,జోన్ 8 ,ఆత్మకూర్ :**
మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కు మంత్రి పదవి రావడంతో ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగలి గంగాధర గౌడ్ అస్మత్ తుల్లాబుచ్చన్న, ఈర్లదిన్నె శీను గాలి పంపు శీను, మచ్చేందర్, మనీ వర్ధన్ రెడ్డి, వెంకట సాయి రాఘవ, దామోదర్ శీను అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులందరూ ఆత్మీయులే

- నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం
- వాస్తవాలను తెలుసుకొని రాస్తేనే మేలు

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం.త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోనిఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తిగా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణంలో పరిపాలన నందిస్తానన్నారు .ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాలను సమాకుర్చడంలో, రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విధ్యుత్ సౌకర్యలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కాణం నిలిచేలా చేసి చూపిస్తానన్నారు.చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా.మండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా, భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు. ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయం చేసేందుకు అందుబాటులో ఉంటానని దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.







## బీసీలు ఐక్యంగా కలిసి నడిస్తేనే గుర్తింపు

- నీలం మధు ముదిరాజ్..

**టీ మీడియా,జూన్ 8. మెదక్ జిల్లా ప్రతినిధి:**
ఐక్యమత్యంతో కలిసి ముందుకు నడిస్తేనే సమాజంలో గుర్తింపు గౌరవం దక్కుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.ఆదివారం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్పూర్ లో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం చేసిన బీసీ కులగణన తో మన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అధిక జనాభా కలిగిన ముదిరాజ్ లు రాజకీయంగా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులలంతా రాజకీయంగా బలపడాలని సూచించారు.ముదిరాజుల రాజకీయంగా ఎదిగేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.రాజకీయంగా అన్ని వర్గాలు రాణించినప్పుడే సమాజ పురోగతి సాధ్యమవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కొల్లూరి మల్లేష్, చంద్రకళ గోపాల్, సాధువు మల్లేష్, నాయకులు తలారి రాములు, యాదగిరి, మన్నే రవీందర్,రత్నాల దశరథ్, జ్ఞానేశ్వర్, జిత్తయ్య,శ్రీశైలం, మల్లేష్, పాండు, శివ, కిషోర్, సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

## పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

- మంత్రి వాకిటి శ్రీహరి

**టీ మీడియా జూన్ 7, అమరచింత :**
తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం ముగించుకొని మీడియాతో మాట్లాడుతు మంత్రిగా చేసిన కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంత్రిగా చేసి తనకు పెద్ద బాధ్యత అప్పగించారని, బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని మీడియాతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర కల్లుగీత విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ మెట్టు సాయికుమార్ తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్, మక్తల్ నియోజకవర్గ నాయకులు రేమతుల్లా మచ్చేందర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

- హాజరైనడాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వెంగళరావు కాలనీలో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరంలొ అత్యధికంగా పాల్గొని దాదాపు 300 మంది వినియోగిం చుకోవడం జరిగింది. అదే విధంగా వైద్యులు ప్రతి ఒక్కరికి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని దానిని మనం చాలా జాగ్రత్తగా కాపాడు కోవాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు రక్తం దానం చేసి మరొక ప్రాణాన్ని నిలబెట్టాలని తెలియజేయడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఏఐపిసీ నేషనల్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి , సామాజిక నాయకుడు పోచ రవీందర్ రెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, కోళ్ల వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, బాబా, ఉమ్మల్ల రాములు, నక్క రాములు యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి,వినోద్ గౌడ్, శివ గౌడ్, చరణ్ రాజ్, నాగార్జున, రవి సాగర్,నరేష్ సాగర్, దిలీప్ గౌడ్, వంశీ ముదిరాజ్, అబ్దుల్లా, విజయ్, రాములు, జీవన్, నిరంజన్, రోహన్ ,వనపర్తి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్,అబ్దుల్లా, అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ కుమార్, ధ్యార పోగు విజయ్, నాగార్జున, చరణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.



## వాకిటి శ్రీహరిని అభినందించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

**టీ మీడియా ,జూన్ 7 ,దేవరకద్ర:**
హైదరాబాద్ లో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని హైదరాబాద్ లోనివారి నివాసంలో కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## చెరువు సందర్శకులకు సౌకర్యాలు మెరుగుపరచాలి

**టి మీడియా, జూన్ 8, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండలంలోని మొండికుంట సమీపంలో ఉన్న కాకతీయులు నిర్మించిన తుమ్మల చెరువు సందర్శకులకు కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని సిపిఎం మండల కమిటీ సభ్యుడు దండి రాములు ప్రభుత్వ అధికారులను కోరారు.బోటు సౌకర్యం పెరుగుపరచాలని, పార్క్ ఏర్పాటు చేయాలని, రోడ్డు సౌకర్యం మెరుగుపరచాలని కోరారు



## వధూవరులను ఆశీర్వాదించిన సీపీఐ(ఎం) నాయకులు

**టీ మీడియా, జూన్ 8, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి మండలం ఎర్రబోడు సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి కుర్సం శ్రీను-సావిత్రి ల కుమారుడు నవీన్ప్రజానాట్యమండలి నాయకులు అమరజీవి కుంజా వెంకన్న-సుగుణ ల కుమార్తె శైలజ వివాహం వేడుక శుక్రవారం ఎర్రబోడు లో జరిగింది. ఈ వేడుకలకు సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్లు కొత్తూరి రామారావు, దమ్మాలపాటి ప్రభాకర్.సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య, వైరా పట్టణ నాయకులు అమరనేని కృష్ణ. కొంగర సుధాకర్, బోజడ్ల గోవిందరావు, పాకాలపాటి దామోదర్, కుంజా సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 8, వనపర్తి బ్యూరో :**
జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి. ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి వనపర్తి జిల్లా ఇన్చార్జి టైగర్ జంగయ్య తెలిపారు.
సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారధ్యంలో దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తుందని ర్ జంగయ్య మాదిగ అన్నారు. జిల్లాఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో కొమ్ము చెన్నకేశవులు ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిజంగయ్యమాట్లాడుతూ మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగుల వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది. అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు. కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోఅజ్జాపాగ లక్ష్మణ్,గంధం గట్టయ్య, మందా నరసింహ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులుగట్టు స్వామి,సోంబాబు,దండు శ్రీనివాసులు,మచ్చ తిరుపతి, పెరుమాళ్ళ రామకృష్ణ, రమేష్, వర్మ, కృష్ణ,రమేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం మరింత ఆలస్యం

- అయోమయంలో దరఖాస్తుదారులు
- మరింత పరిశీలన అవసరమన్న ప్రభుత్వం



**టి మీడియా, జూన్ 8, హైదరాబాద్ బ్యూరో :** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు మరికొన్ని రోజులు పట్టేలా ఉంది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముగిసినా తుది జాబితాలను ఇంకా విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో దీని పై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువకులు నిరాశకు లోనవుతున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణ పత్రాలు అందజేస్తామని ప్రభుత్వం ముందుగా ప్రకటించింది. కానీ చివరి నిమిషంలో దానిని వాయిదా వేసింది. అయితే ఈ నెల 5వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ పథకం గురించి ఏ నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఈ పథకానికి 1,03,567 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలకు ఇచ్చిన లక్ష్యాల ప్రకారం రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు రుణాలను అందజేస్తామని సర్కార్ ముందుగా ప్రకటించింది. జాబితా విడుదల వాయిదా వేయడంతో దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారు.

### మరింత లోతుగా పరిశీలన

రాజీవ యువ వికాసం పథకానికి సంబంధించి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో దరఖాస్తులు భారీగా రావడంతో అనర్హులను పక్కన పెట్టారు. బ్యాంకు పూచీకత్తు తర్వాత జిల్లా, మండలస్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం తుది జాబితాలనూ సిద్ధం చేశారు. ఈ పథకంలో రూ.2లక్షల నుంచి రూ.4 లక్షల యూనిట్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. అయితే చివరి నిమిషంలో లబ్ధిదారుల ఎంపికను వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో మరింత లోతుగా విచారణ చేసిన తర్వాతే లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అంటే మొన్నటి వరకు నిర్వహించిన మండల, జిల్లా స్థాయి కమిటీలు ఎంపికలను సక్రమంగా చేపట్టాయా, లేదా? లేదంటే మరోసారి చేపడతారా అనే విషయంలో స్పష్టత లేదు. ఎంపికల్లో ఏమైనా అక్రమాలు చోటు చేసుకున్నాయా అనే విషయం తెలియాల్సి ఉంది.

### మార్పులకు అవకాశం

యువ వికాసంలో మారిన నిబంధనల ప్రకారం దరఖాస్తుదారులు యూనిట్లను ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో మార్చుకునే అవకాశం కల్పించారు. ఇందుకోసం గత నెల 29వ తేదీన ఎడిట్ ఐచ్ఛికం కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణపత్రాలు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. 3-4లక్షల రూపాయల యూనిట్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు అంత రుణం వస్తుందో, రాదో అనే సందేహం ఉంటే, వారి యూనిట్లను రూ.50 వేల నుంచి రూ.లక్షకు మార్పించుకునే వీలుంది. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ అవకాశాన్ని చాలా తక్కువ మంది సద్వినియోగం చేసుకుంటున్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత



### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### చంద్రబాబు సంతాపం

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతిపట్లఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ. గోపీనాథ్ చికిత్స పొందుతూ మృతి చెందడం బాధాకరమని అన్నారు. గోపీనాథ్ రాజకీయ ప్రయాణం తెలుగుదేశం పార్టీతో ప్రారంభమైందని, ఉమ్మడి రాష్ట్రంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా, హైదరాబాద్ అర్బన్ అధ్యక్షుడిగా పని చేశారని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ కుటుంబ సభ్యులకు చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

### పవన్ కల్యాణ్ సంతాపం

బీఆర్ఎస్ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ నియోజకవర్గం శాసన సభ్యుడు, సినీ నిర్మాత మాగంటి గోపీనాథ్ కన్నుమూశారని తెలిసి చింతించానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించానని తెలిపారు. మాగంటి కొద్ది రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు లోనై, ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందని.. కోలుకుంటారని భావించానని అన్నారు. 2014 నుంచి ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గోపీనాథ్ నియోజకవర్గం అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించారని కొనియాడారు. మాగంటి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నానని పవన్ కల్యాణ్ తెలిపారు.

### మహేశ్ కుమార్ గౌడ్ సంతాపం

సీనియర్ శాసన సభ్యులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మా గంటి గోపీనాథ్ మృతిపట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచే సిందని అన్నారు.

### కేసీఆర్ సహా ప్రముఖుల సంతాపం

ఎమ్మెల్యే మాగంటి మరణం పట్ల మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాగంటి మరణం పార్టీకి తీరని లోటన్న ఆయన, ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా, ప్రజానేతగా పేరు సంపాదించారని కొనియాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయనేతగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని గుర్తు చేసుకున్నారు. మాగంటిని కాపాడుకునేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. శోకతప్తులైన కుటుంబసభ్యులు, మిత్రులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిసిన కేసీఆర్, మాగంటి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావు, కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహా పలువురు బీఆర్ఎస్? నేతలు సంతాపం ప్రకటించారు. గోపీనాథ్ అకాల మరణం అత్యంత బాధాకరమన్న హరీశ్‌రావు, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన మాగంటి జీవితం ఆదర్శమన్న ఆయన, గోపీనాథ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. గోపీనాథ్‌ను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్న కేటీఆర్, మూడుసార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.

### కిషన్‌రెడ్డి సంతాపం

మాగంటి గోపీనాథ్ గుండెపోటుతో కన్నుమూశారని తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పని చేసి ప్రజల తలలో నాలుకగా మారారని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కుటుంబసభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానన్నారు.




## ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టిన గోళ్ళ రాధాకృష్ణమూర్తి



**టి మీడియా, జూన్ 8, కల్లూరు :** ఆదివారం కల్లూరు లో జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహొత్సవంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ చేత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు . సుమారు 3000 నుండి 4000 మంది జిల్లా ఆర్యవైశ్యులు హాజరయ్యారు . ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశ్యులందరు కూడా నా మీద నమ్మకంతో ప్రేమతో ఏకగ్రీవంగా ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టారని వారందరికీ సభ సాక్షిగా కృతజ్ఞతలు తెలియజేశారు . అని అలాగే జిల్లాలోని ఆర్యవైశ్యులు రాజకీయంగా గాని సామాజికంగా గాని జిల్లాలో ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని వారందరికీ నా చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఇప్పటివరకు ఎంత ప్రేమాభిమానాలు అందించారో ఇక ముందు కూడా అదే అభిమానాలు ప్రేమ నాయందు అలాగే ఉంచాలని కోరారు . ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పసుమర్తి చంద్రరావు ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా శక్తి కొలది జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడికి చేదోడు వాదోడుగా ఉండి జిల్లా అభివృద్ధిలో తన వంతు బాధ్యతను అందించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ లో మన జిల్లా ను ముందంజ లో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు . అలాగే నా మీద ఎంతో అభిమానంతో మా వెన్నంటి ఉన్న ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు .వీరితో పాటు ఇంకా ఈ పాలకవర్గంలో కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాల్వాయి వెంకటేశ్వరరావు , ప్రచార కార్యదర్శిగా కొప్పరపు బలరాం , వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ , డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులుగా నూకల వాసు , వీరవెల్లి రాజేష్ , ముఖ్య సమన్వయ కర్తగా చారుగుండ్ల వెంకట లక్ష్మి - నరసింహారావు , సహాయ కార్యదర్శులుగా పాల్వాయి సీతారామారావు , వనమా సత్యప్రసాద , మెంబర్ షిప్ ఛైర్మన్ గా పసుమర్తి గోపాలరావు , అధికార ప్రతినిధిగా చలువాది నగేష్ కుమార్ , పళ్ళబోతు ప్రసాదరావు , యువజన విభాగం అధ్యక్షులుగా కొదుమూరు ఉమేష్ గుప్త , మహిళా విభాగం అధ్యక్షురాలుగా దోసపాటి సంధ్యారాణి , రాజకీయ విభాగం కమిటీ ఛైర్మన్గా రంగా హనుమంతరావు , సాంస్కృతిక విభాగం కమిటీ ఛైర్మన్గా నంబూరు సత్యనారాయణ , లీగల్ కమిటీ ఛైర్మన్గా కొత్త వెంకటేశ్వరరావు , విద్యా విభాగం కమిటీ ఛైర్మన్గా రాయల నాగేశ్వరరావు , వాణిజ్య విభాగం కమిటీ ఛైర్మన్గా గుండు ఉమామహేశ్వరరావు , చిరు వ్యాపార సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి రవి కుమార్ , వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా పబ్బతి ప్రదీప్ కుమార్ , క్రీడ విభాగం కమిటీ అధ్యక్షుడి గా కోన మణికంఠ , హెల్త్ అండ్ వెల్ఫేర్ విభాగం కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి లక్ష్మణరావు , మీడియా విభాగం కమిటీ అధ్యక్షులుగా కొత్తూరు రమేష్ మరియు కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు .



## రాత్రి వేళలో ఇసుక తవ్వకలు

**టీ మీడియా ,జూన్ 8,మంథని :** మంథని నియోజకవర్గ గోపాల్ పురు మానేరు వాగులో గుట్టు చప్పుడు లేకుండా ఇష్ట రాజ్యం ఇసుక. తవ్వకాలు చేస్తున్నరు వ్యాపారం లాభసాటిగా మారడం తో రాత్రి అనేతేడా లేకుండా ఇసుక రిచులో రాత్రి కి రాత్రే మాయ చేస్తున్నారు అక్రమ రవాణా మానేరు వాగులో రాత్రి ఎనిమిది గంటల నుండి ప్రొద్దున నాలుగు గంటల వరకు మూడు జెసిబి మిషన్లు తో ఇసుక టిప్పర్ల లోడింగ్ చేసి డంపింగ్ యార్డ్ తరలిస్తున్నారు దీని పై సంబంధించిన అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.



## విగ్రహ ప్రతిష్ఠ మహొత్సవంలో కొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 8, మేడ్చల్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చర్చ్ గాగిలాపూర్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శివాలయ ఆలయ విగ్రహ ప్రతిష్ట మరియు గజస్తంభ మహొత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు యోగి, సతీష్, సాయి బాబు, రాజు, పండు, వేణు, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ నయీమ్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు యాదవ్, బాబు భాయ్, మున్నా, శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కే బాబు పాల్గొన్నారు.

# పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం

## ఈతకు వెళ్లి ఆరుగురు జల సమాధి..!



**టీ మీడియా, జూన్ 8,జయశంకర్ భూపాలపల్లి** గోదావరిలో ఈతకు వెళ్లి గల్లంతైన ఆరుగురు జల సమాధి అయ్యారు. శనివారం(జూన్ 07) సాయంత్రం గల్లంతైన వారి మృతదేహాలను ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసులు నిర్విరామంగా శ్రమించి వెలికి తీశారు. సరదా కోసం వెళ్లి విగతజీవులుగా మారిన చూసి, మృతుల కుటుంబ సభ్యులు, స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. పెళ్లి ఇంట్లో ఊహించని విషాదం అలముకుంది.. రెండు గ్రామాలలో రోదనలు మిన్నంటాయి.ఈ విషాద సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగింది. అంబటిపల్లి గ్రామంలోని ఒక ఇంట్లో రెండు రోజుల క్రితం పెళ్లి వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో బంధువులు అంతా కలిసి సరదాగా గడిపారు. శనివారం సాయంత్రం ఏడుగురు చిన్నారులు మేడిగడ్డ బ్యారేజ్ చూడడానికి వెళ్లారు. అక్కడ గోదావరిలో ఈతకు వెళ్లి లోతు గమనించ కుండా అందులో మునిగిపోయారు. అలా ఒకరి వెంట మరొకరు మొత్తం ఆరుగురు గల్లంతయ్యారు. ఒడ్డున ఉన్న బాలుడు పరుగులు పెడుతూ వెళ్లి సమీపంలో ఉన్న వారికి సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న వారంతా వారిని కాపాడేందుకు ప్రయత్నం చేశారు. కానీ ఫలితం దక్కలేదు. అప్పటికే వారంతా గల్లంతయ్యారు.విషయం తెలిసిన వెంటనే పోలీసులు స్థానిక గజ ఈతగాళ్ళ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.. ఈ క్రమంలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలను సహాయక బృందాలు వెలికి తీశాయి. మృతులు మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన రక్షిత్, సాగర్, శివమనోజ్, మహాముత్తారంకు చెందిన రాహుల్, మధుసూదన్, రాంచరణ్ గా గుర్తించారు. ఈతకు వెళ్లి అంతా జల సమాది అయ్యారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం మహదేవాపూర్ ఆస్పత్రికి తరలించారు. పోస్టు మార్టం అనంతరం మృతుల కుటుంబ సభ్యులకు డెడ్ బాడీస్ అప్పగించారు.పెళ్లి వేడుక జరిగిన రెండు రోజులకే ఆ ఇంట్లో రోదనలు మిన్నంటాయి. మృతుల తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితుల ఆర్తనాధాలతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు విచారం వ్యక్తం చేశారు. మీ మృతుల కుటుంబసభ్యులకు ఫోన్ చేసి పరామర్శించారు.



## ఘనంగా స్వామి విగ్రహ ప్రతిష్ట మహొత్సవం

### -పాల్గొన్న మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**టి మీడియా, జూన్ 8, పాల్వంచ .:** పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహొత్సవములు ఘనంగా నిర్వహించారు. పాల్వంచకు చెందిన పురోహితులు శ్రీమాన్ కందాల సింహాద్రి ఆనంద కుమారాచార్యులు ఆధ్వర్యంలో శుక్ర శనివారాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజు ఆదివారం విగ్రహ ప్రతిష్టతో పాటు ప్రాణ ప్రతిష్ట, ప్రాణాది దశ వాయున్యాసములు, నేత్రోన్మేళనము వంటి పూజలు చేశారు ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాలను శాలువాతో సత్కరించారు. సుమారు 5000 మంది భక్తులకు అన్నసంతర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు అజ్మీర జగదీష్, బానోతు లక్ పతి, భానోత్ కుమార్, వాంకుడోత్ చిన్న వీరు, ఇస్లావత్ లాలు, గుగులోతు కిషోర్, బానోత్ ప్రసాద్, ఇస్లావత్ దేవి, మార్గం అంకయ్య, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పురిటి నొప్పులతో గర్భిణీ అవస్థలు

## జట్టిలో మోసుకొచ్చిన యువకులు



**టి మీడియా, జూన్ 8, పినపాక ప్రతినిధి:** ప్రభుత్వం పేద ప్రజలకు విద్య, వైద్యసేవలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ , నేటికీ మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అత్యవసర వైద్యం అందాలంటే సరైన రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. పినపాక మండల పరిధిలోని టీ కొత్తగూడెం గ్రామపంచాయతీలో గల ఉమేష్ చంద్ర నగరానికి చెందిన మిడియం జానకి ఆదివారం పురిటి నొప్పులతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు బాదితురాలకు మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో 108 వాహనం రావడానికి రహదారి సౌకర్యం లేక 108 వాహనం రాలేదు .తల్లి,బిడ్డ క్షేమం కోసం తోటి గిరిజనులు ఏకమై గర్భిణీ మహిళను జట్టి సహయంతో రోడ్డు సౌకర్యం ఉన్న వరకు తీసు కొచ్చారు .స్థానిక వైద్యాధికారులు సిబ్బంది గ్రామాల్లో క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించినప్పటికీ, కొన్ని అత్యవసర సందర్భాలలో తమకు అత్యవసర వైద్య సేవలు అందాలంటే కనీసం రోడ్డు సౌకర్యం అవసరమని వేడుకుంటున్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు సౌకర్యం అందించాలని ఉమేష్ చంద్ర నగర్ గిరిజనులు కోరుతున్నారు. రహదారి సౌకర్యం లేకపోతే గర్భిణీ మహిళలు,వృద్ధులు చిన్న పిల్లలకి అత్యవసర వైద్యం అందించడం అంత సులభం కాదని వారు వాపోతున్నారు.వర్షాకాలంలో వరదలు,వానల ప్రభావంతో విష జ్వరాలు డెంగ్యూ,మలేరియా, టైపాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలి వైద్యం అందించాలంటే రహదారి సౌకర్యం ఎంతైనా అవసరం ఉంది.ప్రభుత్వ ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి మారుమూల గిరిజన గ్రామాలకు సైతం వైద్య సేవలు అందించే నేపథ్యంలో రహదారి సౌకర్యం వెంటనే కల్పించి తమ ప్రాణాలను కాపాడాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

# వ్యసనాలు లేని యువతే ప్రగతికి మేలు



**టీ మీడియా జూన్ 8 కొణిజర్ల :** మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలు లేని యువతే దేశ ప్రగతికి మేలని డివైఎఫ్ఐ జిల్లా సెక్రెటరీ షేక్ బషీరుద్దీన్ అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యవర్గం చేపట్టిన వినూత్న కార్యక్రమంతో ప్రజలు, యువతను చైతన్యపరచుటకు చెడు వ్యసనాలు వద్దు పోరాటారే ముద్దు అనే నినాదంతో సైకిల్ యాత్ర చేపట్టి ఎర్రుపాలెం మండలం జామలాపురం నుండి ప్రారంభమై కొనసాగుతూ ఆదివారం కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగా గ్రామంలోకి చేరుకోగా గ్రామ సిపిఎం నాయకులు, యువకులు ఘన స్వాగతం పలికారు. తొలుత గ్రామ బస్టాండ్ సెంటర్ నందు కొలువుదీరిన అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అంబేద్కర్ ఆశయాలు సాధిస్తామని నినదించినారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బషీరుద్దీన్ తదితరులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనతోనే సమాజంలో సమానత్వం సాదించుకోవచ్చునని, దేశ భవిష్యత్ ప్రగతికి యువత ప్రధాన పాత్ర పోషించాలని,అట్టి యువత నేడు సిగరెట్, గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలతోపాటు, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, అశ్లీల ప్రదర్శనల వంటి చెడు వ్యాసనాలకు అలవాటు పడి ఆరోగ్య పరంగా, ఆర్థికంగా క్షీణించి కుటుంబాలు విచ్చిన్నమై రోడ్డున పడడమే కాక, నేరప్రవృత్తికి దిగజారి సమాజ ప్రగతికి కుంటుగా మారుతున్నా కూడా నేటి ప్రభుత్వాలు, యువతను మత్తు, చెడు వ్యాసనాలకు దారిమళ్లీస్తూన్న కారకులపై ఉక్కు పాదం మోపకుండా అణచివేయడం మాని,చూసి చూడనట్లు వ్యవహారిస్తుండడం దుర్మార్గమని, తెలిపి, నేటి యువత ప్రతివక్కరు మేల్కొని చెడు వ్యాసనాలు వదిలి ఉన్నత చదువులు అభ్యశించి బంగారు భవిష్యత్తుకై బాటలు వేసుకోవడమే కాక దేశ మేలైన ప్రగతికి బాటలు వేసేలా ప్రజా చైతన్య పోరాటాలు చేసి, మత్తు వ్యాసనాలు లేని సమాజాన్ని నిర్మించుటకు ప్రజలను చైతన్య పరచి, భాగస్వాములు కావాలని కోరినారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన డివైఎఫ్ జండా దిమ్మెను ప్రారంభించి మహనీయుల ఆశయాలు సృధిస్తామని ప్రతిన బూనినారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మాదాల ప్రభాకర్, ఉపాధ్యక్షుడు చింతల రమేష్, గిరిజన సంఘ తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం జిల్లా వ్యవసాయ రైతు సంఘం నాయకులు, వైరా డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరబద్రం తాళ్లపల్లి కృష్ణ, సిఐటియు జిల్లా నాయకులు, సిపిఎం కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, చిన్న మంగళ గ్రామ శాఖ సెక్రెటరీ చింతనిప్పు నరసింహారావు, కంపసాటి శివ, తదితరులు పాల్గొన్నారు.